కాశీభట్ల వేణుగోపాల్

# 'నేనూ-చీకటి' నవల-పరిశీలన





గెద్ద ప్రకాశరావు

# నేను చీకటి నవల

మనిషి మనసు విచిత్రమైన అలోచనలతో విభ్రాంతికి గురిచేస్తుంటుంది. తనేమిటో తేలుసుకోకుండా ఇతరుల గురుంచి వ్యాఖ్యానాలు చేస్తు మంచికన్న చేడునే  ఎక్కువ చూడగలుగుతున్నాడు అనంటే అది అతని మానసిక పరిస్థితిని సూచిస్తుంది. ఈ వికృత మానసికావస్థ ప్రతి వ్యక్తిలోనూ ఉంటుంది. అందరికీ కనిపించే బాహ్యవ్యకిత్వం  ద్వారా అందరినీ పొగడటం, గౌరవ మర్యాదలివ్వడం చేస్తుంటాడు. కానీ ఆంతర వ్యక్తిలో ఉన్న అసలు మనషి మానసిక వికృతి ద్వారా ఇతరులను చీల్చిచెండాడుతాడు. ఇటువంటి చేష్టలు చేయని మనుషులుంటారేమో గానీ అలోచనలు లేని మనుషులుండరు. ఇటువంటి వికృతులను శోధించడానికి ఎన్నో పరిశోధనలు చేసి సిద్ధాంతాలు వెలువరించినవారిలో ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్, ముఖ్యులు. వీరి సిద్ధాంతాల ప్రభావంతో వ్యక్తి బాహిరవ్యక్తిత్వం కంటే ఆంతరంగిక వ్యక్తిత్వాన్ని కేంద్రంగా చేసుకుని అనేక రచనలు వెలువడ్డాయి. ఈ ప్రయత్నం ద్వారా వెలువడినవే  'చైతన్యస్రవంతి, రచనలు. అటువంటి రచనలలో 'నేనూ-చీకటి' నవల ఒకటి.

ఈ నవలలో 'కవితా వచనం' అనే కొత్త శైలి ప్రాయోగింపబడడం ప్రత్యేకతగా చెప్పవచ్చు. వస్తువు అభివ్యక్తిలో  వైవిధ్యం కనిపిస్తుంది. మనోవిశ్లేషణ, చైతన్య స్రవంతి ప్రాధాన్యత, భాషాడంబరం, విలక్షణమైన శబ్ద ప్రయోగం, కవితాత్మకమమైన వచనం ఈనవలలోని ప్రత్యేక అంశాలు. ఆంతర, బాహ్యవ్యక్తిత్తంలో భిన్నత్వం లేకుండా ఏకత్వం ఉండాలనే కోణం నన్ను ఆకర్షితుణ్ణి చేసి ఈ నవల పై పరిశోధన చేయడానికి నన్ను ఉన్ముఖుణ్ణి చేసింది. ఈ కోణమే ఈ పుస్తక  ఆవిష్కారానికి మూలకారణం.

- గెద్ద ప్రకాశ రావు